నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

సోమవారం 20 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 20, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12




ఇల్లెందులో కేటీఆర్‌ను గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ





'కొత్తగూడేనికి విమానాశ్రయాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తుంటే కేంద్రం ఆ ప్రయత్నానికి అడ్డుపుల్ల వేసింది. ప్రధాని మోదీ పనిగట్టుకుని మరీ మా ప్రయత్నాలను అడ్డుకున్నారు'

*-మంత్రి కేటీఆర్*

'భద్రాచలంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అపారమైన ప్రేమ, సీతారాములపై భక్తి ఉన్నాయి. దీంతోనే కొత్తగూడెం జిల్లాకు భద్రాద్రిగా నామకరణం చేశారు. మా పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే యాదాద్రి తరహాలో భద్రాద్రి ఆలయాన్ని సకల హంగులతో తీర్చిదిద్దుతాం. భద్రాచలవాసులకు గోదావరి వరద ముప్పు తప్పించేందుకు కరకట్ట నిర్మిస్తాం. భద్రాద్రి రాముడిపై మా కుటుంబానికి అపార విశ్వాసం ఉంది. ఆయన ఆశీస్సులు మా పార్టీకి ఉంటాయి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. భద్రాచలం, ఇల్లెందు, అశ్వారావుపేట, కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థులు తెల్లం వెంకట్రావు, బానోతు హరిప్రియ, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఆదివారం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గంలో 16వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. *- ఖమ్మం, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

2



# మా కుటుంబాన్ని మించిన రామ భక్తులెవరు ?

- నా పేరులోనే రాముడున్నాడు..
- అధికారంలోకి రాగానే యాదాద్రి తరహాలో భద్రాద్రి ఆలయ అభివృద్ధి
- భద్రాచలానికి వరద ముప్పును శాశ్వత ప్రాతిపదికన నివారిస్తాం..
- భద్రాచలం రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

## సింగరేణి బతకాలంటే బీఆర్ఎస్ గెలవాలి

- కొత్తగూడేనికి విమానాశ్రయాన్ని పోగొట్టింది బీజేపీ సర్కారే
- గిరిజనేతరులకూ పోడుపట్టాలు ఇస్తాం..
- కొత్తగూడెం రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

## తెలంగాణ గొంతుక కేసీఆర్

ఆయన సెంచరీ కొట్టాలంటే ఇల్లెందులో హరిప్రియ గెలవాలి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సింహభాగం సీట్లు సాధించాలి

ఇల్లెందు రోడ్‌షోలో మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

11వ పేజీలో

## కాంగ్రెస్ హస్తం.. దారిద్ర్యానికి నేస్తం..

- అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులిస్తాం
- ఆయిల్‌పాంకు కనీస మద్దతు ధర కల్పిస్తాం
- అశ్వారావుపేట రోడ్ షోలో మంత్రి కేటీఆర్ 11లో



భద్రాచలంలో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు తరలి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు